ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 29, ఏప్రిల్, 2015

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో మే నెలలో తొలి అడుగులు వేయనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని న్యూస్ ఛానళ్లు, పత్రికా ప్రతినిధులతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సమావేశం కానున్నారు. మే 6 తరువాత సమావేశం నిర్వహిస్తారు. హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధికి, స్వచ్ఛ హైదరాబాద్ నిర్వహణకు కావలసిన సూచనలు, సలహాలు స్వీకరిస్తారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నేరుగా మీడియా సంస్థల బాధ్యులతో చర్చిస్తారు. నగరంలో నిర్వహించే స్వచ్ఛ్ హైదరాబాద్ కార్యక్రమంలో అన్ని వర్గాలను భాగస్వాములను చేసేందుకు మీడియా ముఖ్యమైన పాత్రను పోషించాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారు. కాగా మే 16న జరిగే స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి గవర్నర్‌తో పాటుగా కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆయా ప్రాంతాల్లో జరిగే స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యేలను భాగస్వాములు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై పూర్తయిన అధ్యయనం.

హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మౌలిక వసతుల కల్పనపై అధ్యయనం చేయించారు. నగరంలోని పలు చోట్ల అధ్యయనం చేసిన అధికారులు రూపొందించిన నివేదికను జిహెచ్ఎంసి కమిషనర్ సోమేష్‌కుమార్ బుధవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రికి అందజేశారు. 365 కిలోమీటర్ల మేర రోడ్లకు ఇరువైపుల ప్రాంతాలను అధికారులు సందర్శించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కూరగాయల

మార్కెట్ల నిర్మాణానికి, మల్టి లెవెల్ పార్కింగ్ కాంప్లెక్సుల ఏర్పాటుకు, బస్ బే ల నిర్వహణకు అనుగుణమైన స్థలాలను ఎంపిక చేశారు. మార్కెట్ల కోసం 150 ప్రాంతాలను గుర్తించారు. 80 ప్రాంతాలను మల్టి లెవెల్ పార్కింగ్ కాంప్లెక్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 136 చోట్ల బస్ బే లను ఏర్పాటు చేయనున్నారు. వీటికి ఆమోద ముద్ర వేసిన ముఖ్యమంత్రి నిర్మాణాలను త్వరితగతిన ప్రారంభించాలన్నారు. నగరంలోని 50 చోట్ల మల్టిపర్పస్ హాల్స్‌ను నిర్మించాలని, 250 చోట్ల పబ్లిక్ టాయిలెట్లు కట్టాలని, ప్రస్తుతం ఉన్న 36 స్మశాన వాటికలను ఆధునీకరించాలని, అవసరమైనన్ని దోభీ ఘాట్లు నిర్మించాలని సిఎం చెప్పారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే క్రమంలో ప్రజల కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం